క్లుప్తంగా

పల్లాను కలిసిన జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్



జనగామ: జనగామ జెడ్పీటీసీ నిమ్మతి దీపిక, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బచ్చన్నపేట: ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో బచ్చన్నపేట మండల బీఆర్‌ఎస్ నాయకులు వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు. పల్లాను కలిసిన వారిలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, వైస్ ఎంపీపీ అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నరేందర్, వెంకటేశ్వర్లు రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, విద్యాసాగర్, జావీద్, షబ్బీర్, శ్రీనివాస్ ఉన్నారు.

బోయినపల్లిని కలిసిన నాయకులు

జనగామ రూరల్: ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను శనివారం ఎంపీపీ మేకల కళింగరాజు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. మేకల రామకృష్ణ, కొమ్ముజగదీష్ తదితరులు ఉన్నారు.

శ్రమదానం

బచ్చన్నపేట: పల్లెల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు సామూహికంగా శనివారం శ్రమదానం నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే ర్యాలీలు నిర్వహించారు. పరిశుభ్రతతో అనారోగ్య సమస్యలు దరి చేరవన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్టులు అందజేత

తరిగొప్పుల: మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన బాషబోయిన రాజు ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందాడు. కాగా, ఆయన జ్ఞాపకార్థం కూతురు స్పందన, సూర్యతేజ వారు చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.3,000 విలువగల టై, బెల్టులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బత్తుల వీరస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవాభావం కలిగిఉండాలన్నారు. విద్యా కమిటీ చైర్మన్ నీల సంపత్, ఉపాధ్యాయులు తొటం వెంకటేశ్వర్లు, మునిగంటి శ్రీనివాస్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతనం పెంచాలి

బచ్చన్నపేట: గ్రామస్తులకు పలు రకాల సేవలు అందిస్తున్న బీఎల్‌ఓల గౌరవ వేతనం పెంచాలని వారు కోరారు. ఈ మేరకు శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్‌లో తహసీల్దార్ విశాలాక్షికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వాణీ, రవి, రేణుక, లక్ష్మి, లత, సంతోష, ఉపేంద్ర, లావణ్య, ప్రసన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు



పోలీస్‌స్టేషన్ వద్ద ఫిర్యాదును చూపుతున్న బాధితులు

జనగామ రూరల్: పట్టణంలోని గుండ్లగడ్డ ప్రాంతంలో శుక్రవారం రాత్రి వినాయక మండపం వద్ద ఓ సామాజిక వర్గానికి చెందిన యువకులు బాలకతో పాటు మహిళలపై దురుసుగా ప్రవర్తించి దాడి చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు బాధితులు శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. కొందరు యువకులు రెండు బైకులపై వచ్చి వినాయక మండపాన్ని కూల్చివేయడానికి ప్రయత్నించి అక్కడే ఉన్న మహిళపై దురుసుగా ప్రవర్తించి నానా బూతులు తిట్టారని, ప్రశ్నించిన వారిపై దాడిచేసి గాయపర్చినట్లు మహేశ్వరం రమాదేవి, ఆమె భర్త, అలాగే అశ్రిత, సుప్రిత, రూప, అనిల్‌కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

మహిళలపై దురుసుగా ప్రవర్తించిన వారిపై బాధితుల ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఏసీపీ చెప్పారు. సంబంధిత వ్యక్తులను కస్టడీలోకి తీసుకుని, వారి వాహనాలను సీజ్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. గుండ్లగడ్డ ప్రాంతంలో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం రాష్ట్ర నాయకుడు రామేశ్వరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం మహిళా అధ్యక్షురాలు మంజుల డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో బాధితులను వారు పరామర్శించారు.



బచ్చన్నపేట: అన్నదానంలో పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి నగరేశ్వరాలయంలో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ బాధ్యులు



రఘునాథపల్లి: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిర

గణపతికి ప్రత్యేక పూజలు

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో భక్తులు మండపాల్లో ప్రతిష్ఠించిన వివిధ రూపాల బొజ్జగణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆరో రోజైన శనివారం కుంకుమార్చనలు, అన్నదానాలు, పూజలు నిర్వహించి పాడిపంటలతో పిల్లా పాపలను చల్లగా చూడాలని వేడుకున్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



నర్మెట: వేంకటేశ్వరాలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



దేవరుప్పలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



జఫర్‌గఢ్: కూరగాయలతో గణనాథుడికి ముస్తాబు చేసి పూజ నిర్వహించిన ఆర్యవైశ్యులు



తరిగొప్పుల: పూజలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



పాలకుర్తి టౌన్: గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 108 రకాలతో మహానైవేద్యం

ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే గణనాథుల విగ్రహాల నిమజ్జనంప్రశాంతంగా నిర్వహించాలని స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ ఎ.రాఘవేందర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విఘ్నేశ్వర నిమజ్జనాల సందర్భంగా విగ్రహాల ఊరేగింపులో డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం కోసం స్థానిక పుట్టలమ్మకుంట వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిమజ్జన వేడుకల్లో ప్రత్యేకించి చిన్న పిల్లలు, ఆడవారు జాగ్రత్తగా ఉండాలని, ఈత వచ్చిన వారే రావాలని, నిమజ్జనం వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారన్నారు. భారీ గణనాథులను నిమజ్జనం చేసేందుకు క్రేన్ సౌకర్యం ఉంటుందని, నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే భక్తులు పోలీసులతో సహకరించాలని, భక్తులందరూ తప్పనిసరిగా నిబంధనల్ని పాటించాలని ఆయన సూచించారు. నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని సీఐ కోరారు. ఎస్సై నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ రాఘవేందర్

కాంగ్రెస్ పాలనతోనే పేదలకు మేలు

జఫర్‌గఢ్: కాంగ్రెస్ పాలనతోనే పేదలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని హిమ్మత్‌నగర్, జఫర్‌గఢ్‌లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. పార్టీ జిల్లా నాయకులు బేతి జయపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు పట్టపూరి సదయ్యగౌడ్, నాయకులు డాక్టర్ మామిడాల సోమనారాయణ, ఎండి అబీబ్‌ఖాన్, చింత దేవదాస్, యాదగిరి, సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకు ప్రచారం చేస్తున్న బొల్లెపల్లి కృష్ణ

ఘనంగా బమ్మెర పోతన జయంతి



పోతన విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెంకటయ్య, పోతన సాహితీ సంస్థల సభ్యులు

పాలకుర్తి టౌన్: నేటి బాలలు పోతన స్ఫూర్తితో పోతనలుగా తయారవ్వాలని కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ సహాయ సంచాలకులు పెద్ది వెంకటయ్య అన్నారు. శనివారం మండలంలోని బమ్మెర ఉన్నత పాఠశాలలో సోమనాథ కళాపీఠం, శ్రీపోతన సాహిత్య కళావేదిక, వాల్మీకి, సోమన్న, పోతన, వేమన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో భాగవత ఉద్భవ దినం సందర్భంగా మహాభాగవతం గ్రంథకర్త బమ్మెర పోతన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, హెచ్‌ఎం రామ్మోహన్‌రావు,శ్రీవేమనశ్రీచరణ సాయిదాస్, మాన్యపు బుజేందర్, కళాపీఠం సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్, ఇమ్మడి దామోదర్, కోశాధికారి లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ రాపాక విజయ్, నీడికొండ అర్చకులు గోపాలకృష్ణ, బొమ్మర పోతన విగ్రహ దాత కొత్తోజు నాగచారి, సోమ అశోక్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ ఆధ్వర్యంలో బమ్మెర లోని మహా కవి పోతన జయంతి ఉత్సవాల సందర్భంగా పోతన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, దొంగరి మహేందర్, మండల నాయకులు ఉన్నారు.

ముదిరాజ్‌లు రాజకీయాల్లో రాణించాలి

జనగామ: విద్యావంతులుగా ఎదుగుతున్న ముదిరాజ్ బిడ్డలు రాజకీయ రంగాల్లో రాణించాలని డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25న చలో జనగామ ముదిరాజుల చైతన్య సదస్సు వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ముదిరాజ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పిట్టల రవి, మల్లేష్, కనకయ్య, తిరుపతి చౌడారం, భాస్కర్, చీటకోడూరు, తిప్పరబోయిన రాంనర్సయ్య, వడ్లకొండ, గద్దం ప్రభాకర్, పసరమడ్ల (సొసైటీ అధ్యక్షుడు) కీర్తి వీరేందర్, ముదిరాజ్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, పట్టణాధ్యక్షుడు అజయ్ పాల్గొన్నారు. అలాగే జఫర్‌గఢ్‌లో ఏర్పాటు చేసిన మహాసభ సన్నాహక సమావేశంలో కల్నల్ భిక్షపతి పాల్గొని మాట్లాడారు. అనంతరం భిక్షపతిని నాయకులు, కులస్తులు సన్మానించారు. అన్నెబోయిన భిక్షపతి, సిహెచ్ సోమనర్సయ్య, సిహెచ్ కుమారస్వామి, సారంగం, సుభాకర్, కాట స్వామి తదితరులు పాల్గొన్నారు.



జనగామ: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న భిక్షపతి

పీహెచ్‌సీల్లో కాన్పులు చేయాలి

లింగాలఘణపురం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తప్పనిసరిగా కాన్పులు చేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రశాంత్ ఆదేశించారు. శనివారం స్థానిక పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని చెప్పారు. అలాగు గ్రామాల్లోని గర్భిణులకు ఇక్కడే కాన్పులు చేసుకునే విధంగా అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.



పీహెచ్‌సీలో రికార్డును పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రశాంత్

సంక్షిప్త సమాచారం

29న మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక

దేవరుప్పుల: ఈ నెల 29వ తేదీన స్టేట్‌గేమ్స్ ఆఫ్‌ఇండియా సౌజన్యంతో మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ ఆవరణలో మండలస్థాయి పాఠశాల క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు క్రీడల కన్వీనర్ డి.హరిత తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడోత్సవాల్లో పాల్గొనాలని, 14 సంవత్సరాల విభాగంలో 2010 జనవరి 1 నాటికి జన్మించి ఉండాలనీ, 17 సంవత్సరాల విభాగంకు 2007 జనవరి 1వ తేదీ నాటికి జన్మించి ఉండాలని సూచించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును అమల్లోకి తేవాలి

చిల్పూరు: మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమల్లోకి తెచ్చే విధంగా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని ద టైమ్స్ అ సోసియేషన్ స్టేట్ చైర్మన్ పొగాకు సుధదనుంజయ్ అన్నారు. చిల్పూరుగుట్టకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, ఎల్లమ్మగుడి చైర్మన్ నారగోని రాజు తండ్రి మల్లయ్య ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి మాట్లాడారు.

జనగామ రూరల్: చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తక్షణమే అమలు చేయాలని ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి ఎండీ షబానా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడారు.

పరామర్శ

పాలకుర్తి: బమ్మెరలో దివ్యాంగుల సంఘం నాయకుడు బొకూరి ఉప్పలయ్య తండ్రి ఐలయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, శనివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడిగం ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ తదితరులు ఉప్పలయ్యను పరామర్శించి సంతాపం తెలిపారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోనే చేర్పించుకుంటున్నారు

పాలకుర్తి టౌన్: బీఆర్‌ఎస్ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లో చేర్పించుకుంటూ కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండలంలోని తొర్రూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు బాలరాజు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తొర్రూరులో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందన్నారు.

కార్మికులకు శిక్షణ తరగతులు

లింగాలఘణపురం: మండలంలోని వనపర్తిలో కార్మిక శాఖ సహకారంతో న్యాక్ ఆధ్వర్యంలో శనివారం భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ తరగతులను సర్పంచ్ శ్రీధర్ ప్రారంభించారు. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమాన్ని లేబర్ కార్డు కలిగిన కార్మికులంతా వినియోగించుకోవాలన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కొడకండ్ల: పోషక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్యాధికారి హరికృష్ణ సూచించారు. శనివారం ఆయుష్మాన్‌భవ కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీలో ఆరోగ్యం పట్ల సూచనలు చేశారు. పోషక ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ సూచించారు.

సాగునీటి సాధన రైతుల విజయమే

చిల్పూరు: మండలంలోని కొండాపూర్ శివారు బొత్తలపర్రె వద్ద శనివారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పైపులైన్ పనులను ప్రారంభించడంతో మూడు గ్రామాలకు సాగునీటి సమస్యలు తీరనుందని, సాగునీటి సాధన రైతుల విజయమేనని సర్పంచ్ లోడెం రజితరవీందర్ అన్నారు. గ్రామం నుంచి పైపులైన్ పనుల ప్రారంభానికి వెళ్లి వచ్చిన అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాట్లాడారు.

ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారు..?

- మిగతా వారికి ఎప్పుడిస్తారో వివరాలు వెల్లడించండి
- అన్నదాతలను అవమానిస్తున్న బ్యాంకు అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేసిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు
- వాడీవేడిగా మండల సభ



పోడియం వద్ద విద్యుత్ ఏఈని నిలదీస్తున్న సర్పంచ్ శ్రీధర్

రఘునాథపల్లి: రైతుల రుణమాఫీ వివరాలను ఎందుకు తెలుపడం లేదు.. ఇప్పటి వరకు ఎంతమందికి రుణ మాఫీ జరిగింది..? ఇంకా ఎందరికి పెండింగ్ ఉంది.. మిగతా వారికి ఎప్పుడు మాఫీ అవుతుందో వెల్లడించాలని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల వ్యవసాయాధికారిని డిమాండ్ చేశారు. రుణమాఫీ వివరాల సమాచారం లేదని ఏఓ శ్రీనివాస్‌రెడ్డి వివరించడంతో అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల సభ వాడీవేడిగా జరిగింది. అన్నం పెట్టే రైతన్నను కొందరు బ్యాంకు అధికారులు అవమానించేలా మాట్లాడుతున్నారని, రుణ మాఫీ డబ్బులు ప్రభుత్వం నుంచి వచ్చినా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీటీసీలు దెవేందర్‌రెడ్డి, రచ్చ సోమనాథ్, సర్పంచ్‌లు గుడి రాంరెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని కంచనపల్లి రోడ్డు వద్ద రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడినా మరమ్మతు చేయక పోవడంపై, భాంజీపేట, మాధారం, మేకలగట్టులో భారీ వర్షాలకు కల్వర్టులు తెగినా, రోడ్లను కంప చెట్లు కమ్మేస్తున్నా పట్టించుకో కపోవడం పట్ల ఆర్‌అండ్‌బీ ఇన్‌చార్జ్ ఏఈ శ్రీశైలంను సర్పంచ్‌లు పోకల శివకుమార్, గుడి రాంరెడ్డి, ఎంపీటీసీలు సోమనాథ్, భిక్షపతినాయ్‌లు నిలదీశారు. గుంతలతో రాక పోకలకు ఇబ్బంది కలుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలు గుంతలను మట్టితో నింపాలని ఏఈ సమాధానమిచ్చారు. అటు రెవిన్యూ, ఇటు ఇరిగేషన్ అధికారులు మట్టి తీయనీయడం లేదు.. మేమేం చేయాలని మండిపడ్డారు. దీనిపై ఏఈ స్పందిస్తూ ప్రభుత్వం రూపాయి ఇవ్వడం లేదు మేమేం చేస్తాం .. వెళ్లి ఈఈని అడగండని సూచించారు. దీంతో సభ్యులు మరింత మండిపడ్డారు. గ్రామాల్లో ప్రజా అవసరాల కోసం మట్టి తరలింపునకు అనుమతులు ఇవ్వాలని సర్పంచ్ శివకుమార్ సభ దృష్టికి తీసుకవచ్చారు. ఖిలాషాపూర్‌లో ఇనుప స్తంభాలు, భాంజీపేటలో ఇళ్లపై విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఎంపీటీసీ సోమనాథ్ ఏఈ రాహుల్‌ను నిలదీశారు. సర్పంచ్ శ్రీధర్ పోడియం వద్దకు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్ లోడ్‌పై ఏఈపై విరుచుకపడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్న సైజు గుడ్లు సరఫరా చేయడం పట్ల, కేంద్రాలను పర్యవేక్షించడం లేదని సర్పంచ్ శివకుమార్ సీడీపీఓ ఫ్లోరెన్స్‌ను నిలదీశారు. కాగా, గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైన మండల సభ రెండుగంటల్లోనే మమ అనిపించారు. వివిధ శాఖల అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు గైర్హాజరు కావడం గమనార్హం. సభలో తహసీల్దార్ పురంయుగేందర్, ఎంపీడీఓ హషీం, ఏఈలు సతీష్, లక్ష్మినారాయణ, ఏపీఎం సారయ్య, ఎంపీటీసీలు రంగమ్మ, పేర్ని ఉషా, భిక్షపతినాయక్, అల్లిబిల్లి కృష్ణ, రేణ, సర్పంచ్‌లు సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, యాదగిరి, లక్ష్మి, సుశీల, ఉమారాణి, అనిత, మల్‌రెడ్డి పద్మ పాల్గొన్నారు.

రసాభాసగా శివునిపల్లి గ్రామసభ

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి జంటపట్టణంగా ఉన్న శివునిపల్లి గ్రామ పంచాయతీలో శనివారం జరిగిన గ్రామసభ రసాభాసగా సాగింది. పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ఎంపీఓ, శివునిపల్లి ప్రత్యేక అధికారి సుధీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామ అభివృద్ధి నివేదికను పంచాయతీ అధికారులు తెలుపుతుండగా పలు సమస్యలపై సభికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా గతంలో ఇక్కడ పనిచేసిన ఈఓ వెంకటకిషోర్ అవినీతికి పాల్పడిన రూ.12 లక్షల విషయమై ఏమైందని సీపీఎం, సీపీఐ నాయకులు తోట లక్ష్మీనారాయణ, తోట రమేష్ తదితరులు ప్రశ్నించారు. ఎంపీటీసీ గుర్రం రాజు, వార్డు సభ్యుడు బూర్ల విష్ణుముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్ చిగురు సరిత, వివిధ పార్టీల నాయకులు చిగురు విజయ్‌కుమార్, రాపర్తి సుధాకర్, పోశాల క్రిష్ణమూర్తి, యంజాల ప్రభాకర్, మేకల మల్లేశం, కొండ వేణు, ఎండీ.దస్తగిరి, సంపత్, అమరేందర్, ఉపేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీఓ సుధీర్

పంటల కొనుగోళ్లు ప్రారంభించాలి

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఐలమ్మ వ్యవసాయ మార్కెట్‌ను రైతు సంఘం ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా చందునాయక్ మాట్లాడుతూ కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్‌లో కొనుగోళ్లు చేపట్ట కపోవడంతో నిరుపయోగంగా ఉందన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సారయ్య, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

చౌరస్తాలో బస్సులు నిలపొద్దు

నర్మెట: మండలకేంద్రంలోని చౌరస్తాలో బస్సులు, ప్రైవేట్ వాహనాలు నిలపడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని నూతనంగా నిర్మాణం చేపట్టిన పాత బస్‌షెల్టర్ వద్దనే తిరిగి బస్సులను నిలపాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు. నర్మెట చౌరస్తాలో నాలుగు వైపులా కూరగాయలు, పండ్ల దుకాణాలు, మరొక వైపు చౌరస్తాకు సమీపంలో రెండు మద్యం దుకాణాలు ఉండటంతో మరింత రద్దీగా మారిందని, జనగామ, హుస్నాబాద్ డిపో మేనేజర్లు పరిస్థితులను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకోగా పోలీసులు సహితం కలుగజేసుకున్నా ఫలితంలేకుండా పోయిందని బస్సులను చౌరస్తాలో నిలుపకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.



చౌరస్తాలో నిలిచిన బస్సులు, ఆటోలు

కాంగ్రెస్ హయాంలోనే ప్రజాస్వామిక పాలన సాధ్యం

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రజాస్వామిక పరిపాలన సాధ్యమవుతుందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝన్సీరెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లో ఆమె స్వగృహంలో మండలంలోని ధర్మాపురం పరిధి లక్ష్మణ్‌తండా సర్పంచ్ భూక్య వీరేష్‌నాయక్, వార్డు సభ్యులు భూక్య సుందర్ నాయక్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు భూక్య మల్లేష్ నాయక్, యూత్ నాయకుడు భూక్య అనిల్ నాయక్ కాంగ్రెస్‌లో చేరారు.



సీతారాంనాయక్‌కు కండువా కప్పుతున్న సురేష్‌నాయక్

కాంగ్రెస్ గెలుపు ఖాయం

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురవేయడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఎస్‌పీ నాయకులు కుందూరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వివిధ పార్టీల నుంచి ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లో చేరిక

కొడకండ్ల: గుమ్ముడుబండ తండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ గుగులోత్ సీతారాంనాయక్‌తో పాటు పలువురు యువకులు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యవంతమైన జీవనం

రఘునాథపల్లి/చిల్పూరు/లింగాలఘణపురం/బచ్చన్నపేట/దేవరుప్పుల: అపార పోషక విలువల కలిగిఉన్న చిరుధాన్యాలతో ఆరోగ్యవంతమైన జీవనం ఉంటుందని ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు అన్నారు. ఐసీడీఎస్, అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యాన చేపట్టిన పోషణ మాసోత్సవాలు జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మేకల వరలక్ష్మి, సీడీపీఓ ఫ్లోరెన్స్, ఎంపీడీఓ హషిం, , ఏపీఎం సారయ్య, ఎంపీటీసీ పేర్ని ఉష, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.